# కళ్యాణ ప్రయోగం

ఆర్వి ఏం శఐవం దొఖ

ఆఫీసు నుండి అప్పుడే వచ్చాడు భగవం ం.

హాల్లో సోఫాలో కూర్చొని న్న శ్రీధరాన్ని చూసి సంతోషంగా, ఇ ఎక ఆశ్చర్యంతో, "ఎప్పుడొచ్చావు, శ్రీధ ?" అని అడిగాడు.

"పదినిమిషాల క్రిందటే." కాల సం కోపం పట్టుకొన్న మేగజైన్ టీపాయ్ దికి విసురుతూ అన్నాడు శ్రీధరం.

"కాంతం: మన శ్రీధరం వచ్చాడు .."

"చెల్లాయి పలకరింపులు, టీ ఫలహ లు అన్నీ అయ్యాయిరా? ఇంకేం హ విడి వడకు .... మవ్వేమైనా తీసుకొంటా మో తీసుకో."

"దారి తప్పి వచ్చినట్టున్నావే? ఎన్ని గార్లు రమ్మని పిలిచాము? పిటీకి వచ్చికూడా టికి రాకుండా వెళ్ళిపోయేవాడివి?" నిష్టూ ంగా అన్నాడు భగవంతం.

"పనిమీద రావడం, పనిపూర్తి చే కోవ దంతోనే వెళ్ళిపోవడం? ఇప్పుడు ప త్రం ప్రత్యేకంగా నీదగ్గరికే వచ్చాను?"

భగవంతం వదనం సస్పెన్సుతో ండి పోయింది.

"నీతో ఒక అవసరం కింది భగవంతం?"

"నాతోనా? నాలాంటి పేదవాడు నీకేం సహాయం చేయగలడు? నువ్వుపెట్టిన క్షతో ఇవాళ ఇంతమాత్రంగా సంఘంలో గౌర వంగా బ్రతక గలుగుతున్నాం?"

"భిక్ష భిక్ష అంటూ నన్ను అవ నించ కురా? నువ్వు నా స్నేహితుడివి? అప్ డు నీ పరిస్థితులు ఏమీ బాగుండక ఏదో స యం చేసాను. నా సిఫార్సుతో నేను ఇప్పి ంచింది కంపెనీలో క్లర్క్-పోస్టు. అయితే నీ విశ్వా సంతో, తెలివితేటలతో మేనేజరు దవికి ఎదిగావు?"

"ఇంతకీ ఇప్పుడొచ్చిన పని?"

"నీకో అమ్మాయి ఉండాలి?"

"ఒక్కరు కాదు. ఇద్దరున్నారు."

"నాకు తెలుసులేవోయ్. పెద్ద మ్మాయికి పెళ్ళయిపోయింది. ఆమెను వదిలిపె ."

"మా కవితకు సంబంధం తెచ్చా ?"

"అవును. నేను మీ అమ్మాయిని ముందు చూడాలి?"

"లేదే? నిన్ననే ఎక్స్‌కర్షన్‌కి నాగార్జున్ సాగర్ వెళ్ళింది ఫ్రెండ్సుతో."

"కనీసం ఫోటో అయినా ...."

"ఇంతకీ సంబంధం ...."

"ముందు ఫొటో చూపు. తరువాత చెబుతాను."

భగవంతం చిన్నమ్మాయి కవిత ఫోటో చూపాడు. "ఆల్బంలో ఇంకా ఉన్నాయి."

"అక్కరలేదు. ఇది చాలు. నీ కూతురు నేను ఆశించిన దానికంటే ఎక్కువ అందంగా ఉంది?"

"ఇంతకీ ...." భగవంతం సస్పెన్సు భరించలేకపోతున్నాడు.

"అక్కడికే వస్తున్నానయ్యా? పిల్లకి వంకపెట్టడానికి మా అరుణ్‌కేకాదు, బ్రహ్మకి కూడా తరంకాదు?"

"ఇంతకీ ...."

"అక్కడికే వస్తున్నానయ్యా? నాకు ఒక్కడే కొడుకు. తెలుసు కదూ?"

"ఎందుకు తెలియదూ? ఎన్ని నోములు నోచావు ...."

"నేను కాదు. మా ఆవిడ నోచింది."

"ఎన్ని తీర్థాలు సేవించావు? ఎన్ని మొక్కులు మొక్కావు?"

"ఫలితంగా ఒక మగ నలుసు పుట్టాడా? వాడిప్పుడు ఇంతవాడైపోయాడు" తన మీదుగా జానెడెత్తు చూపెడుతూ అన్నాడు శ్రీధరం. "ఎమ్. ఎస్‌సి. ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు. పిల్లవాడికి చదువు లేకపోతే ఎలాగని చదివించానేగాని ఉద్యోగం చేయాలని చదివించానా? అసలు నాకేం తక్కువని వాడు వుద్యోగంచేయాలి వందెకరాల పొలం, పాలుకు పాతికవేలిచ్చే తోట, పాలెంలో మూడంతస్థుల బిల్డింగ్, పాతికమందిదాకా చిన్న, పెద్ద జీతగాళ్లు....నాకేం తక్కువని వాడు వుద్యోగంచేయాలి చెప్పు? వాడు నెలకు తెచ్చుకొనే జీతం నేను ఇద్దరు జీతగాళ్ళ కిచ్చే జీతంకాదు?...." ఆవేశంగా, ఆక్రోశిస్తున్నట్టుగా అన్నాడు శ్రీధరం.

"జీతం ముఖ్యం కాదుగా, శ్రీధరం? చదువుకొన్న చదువుకు ఒక సార్థకత వుండా లని అతడి వుద్దేశం కాబోలు."

"చదువుకోసమంటే వాడిని దూరంగా వుంచగలిగాం కాని, ఇప్పుడైనా మా కళ్ళ ముందు వుండకుండా వుద్యోగమంటూ ఊళ్లు పట్టుకు తిరిగితే మేం ముసలివాళ్ళం ఏం కావాలి? పెళ్ళిచేసి మా కళ్ళముందుంచుకొని అచ్చటా ముచ్చటా చూడాలని తహ తహ లాడిపోతున్నాం నేనూ, మా ఆవిడా. వాడేమో చూసిన ప్రతి పిల్లకూ వంక పెట్టడం, నచ్చలేదనడం? ముప్పైమూడు సంబంధాలు చూశాడనుకో? చిన్నప్పటినుండి వాడిది అదోరకం ప్రకృతి. సౌందర్యోపాసకుడు. బొమ్మలవీ వేస్తుంటాడులే."

"సలక్షణమైన సరదాలున్నాయన్నమాట" ప్రశంసగా అన్నాడు భగవంతం.

"వాడిని ఇక్కడే లెక్చరర్‌గా వేశారు. వాణ్ని మీ ఇంటికే పంపిస్తాను. వాణ్ని ఎలాగైనా ఒప్పించి మీ ఇంట్లో వుండేలా చేయండి. ఎలాగైనా మీ కవిత వాడ్ని ఆకట్టుకొనేలా చూడాలి? ఆ మూడు ముళ్ళ యితే పడనీ? కోడలి ద్వారానే వాడిని ఇంటికి

రప్పించుకోగలను!"

"నా కూతురు నీ కోడలు కావడంక పే అదృష్టం ఏముంది, శ్రీధరం?" భగవం ం గొంతు ఆనందంతో పూడుకుపోయి ). "పెద్దమ్మాయికి పెళ్ళయ్యి అత్తవారిం వుంది. కొడుకు లిద్దరూ వుద్యోగాలరీ దూరదేశంలో వున్నారు. కాంతానికి కా బందయ్యాక ఎనిమిదేళ్ళకు కవిత పుట్టి . సహజంగా మా దంపతులకు అదంటే వ ఎక్కువే! అందుకే అది చాలా పెం పోయింది. నువ్వు చెబుతున్న దాన్నిబట్టి నీ కొడుకూ అలాంటి వాడుగానే కనిపిస్తున్నా : ఇద్దరికీ ఎలా జత కలుస్తుందో చూ లి మరి!"

రెండు రోజుల తరువాత తండ్రి చెప గా అరుణ్ భగవంతం గారింటికి రావడం, ఁ బలవంతంచేత ఆ ఇంట్లోనే వుండిపోవ ం జరిగాయి.

* * *

"స్నానంచేసి వచ్చేవరకు ఒక కప్పు డి వేడి కాఫీరెడీగా ఉంచమ్మా! చాలా అలస గా ఉంది!" అప్పుడే ఎక్స్‌కర్షన్‌నుండి వ స కవిత వంటింట్లోకి వినబడేలా ఓ కేకేసి డ మెట్లు ఎక్కి గబగబా తన గదిలో ప్ర ం చింది. తను చీరలు వేసుకొనే స్టా ్ స్థానంలో హేంగర్లకి షర్టులూ, పాం ా వేలాడుతూ కనిపించాయి. 'పూనా న డి చిన్నన్నయ్య వచ్చాడేమిటీ చెప్మా' ను కొంటూ ఇటు తిరిగేసరికి తను పడు నే మంచం మీద లుంగీ, బనీనులో అటు గి పడుకొని ఉన్న యువకుడు కనిపించాడు.

"ఎప్పుడొచ్చావురా?"

"............"

"పగలు ఇంత మొద్దు నిద్రేమిటి "

కవిత సమీపించి అతడి భుజం పట్టి ఒ కుదుపు కుదిపింది.

హఠాత్తుగా నిద్రాభంగమై కళ్ళు రు స్తూనే లేచి కూర్చున్నాడతడు.

హడలిపోయి వెనక్కి పరిగెత్తింది క .

"ఎవరితడు? తనగదిలో ప్రవేశించి ఏక గా తన మంచంమీద పవ్వళించాడే!'

అప్పటికే కంగారుగా తల్లి మెట్లు ఎ ్క వస్తోంది. "కవితా!"

"ఎవరమ్మా అతడు?"

"చెబుదామనుకొని వచ్చేసరికే న ్వ పైకి వెళ్ళావు! చెబుతానుగాని, ము ను స్నానం చేసి రా పో. మీనాన్నగారి గది నీ కిచ్చారు. నీసామానంతా అక్కడే ఉంది."

పావుగంట తరువాత స్నానంచేసి వచ్చిన కవిత డైనింగ్ హాల్లో కూర్చొని టీ తీసు కొంటూ పైగదిలో కనిపించిన యువకుడె వరో తల్లి చెప్పగా వింది.

ఒకనాడు అరుణ్ తండ్రి చేసిన సహా యాన్ని గుర్తుపెట్టుకొని, అరుణ్ వేరే ఇల్లు తీసుకోకుండా ఇక్కడే ఉండిపొమ్మని కోరా మని, ఎంతో ప్రాధేయపడిన మీదట అతడు ఇక్కడ ఉండి పోవడానికి అంగీకరించాడని చెప్పింది కాంతమ్మ.

"అతడికి క్రిందే ఓగది ఏర్పాటు చేయక నాగది ఎందుకిచ్చారమ్మా?" కోపంగా అడి గింది కవిత.

"కింద ఏగదీ అతడుండడానికి అనువుగా లేదుకదా? ఏదోగతి లేక ఉన్నవాడు కాదు! అతడు మనింట్లో ఉన్నాడంటే అదే ఒక అదృష్టంగా భావించుకోవాలి మనం! ఈ విధంగా శ్రీధరంగారి రుణం తీర్చుకోగల అవకాశం వచ్చిందని మీ నాన్న సంతోషపడి పోతున్నారు!"

ఈ అరుణ్ అనేవాడు ఎక్కడి నుంచో రాజకుమారుడిలా వచ్చి తనగది ఆక్రమించు కోవడం మాత్రం కవితకు నచ్చలేదు. అతడు పైనుండగా పైకి వెళ్ళే అవకాశమే ఉండదు కదా! తోచనప్పుడు కారిడార్‌లో నిలబడి రోడ్డుమీదికి చూసేది. ఏపాటలు పాడుకొన్నా 'ఇవేం పాటలమ్మా' అని అడిగేవారుండ రక్కడ. క్రింద అంతా ఇబ్బందే! ఈ అరుణ్‌ని ఎంత తొందరగా తరిమివేస్తే అంత తొందరగా తన గది తనకు దక్కు తుంది!

సాయంకాలం అయిదుగంటలకు భగవంతం ఆఫీసు నుండి వచ్చాడు.

అయిదు నిమిషాల తరువాత కబురు పంపగా అరుణ్ క్రిందికి దిగి వచ్చాడు.

అక్కడే ఉన్న కవితను పరిచయం చేస్తూ "మా చిన్నమ్మాయి కవిత" అన్నాడు భగవంతం.

అతడు కవితవంక చూచి ఎందుకో నవ్వాడు. కవిత తన గదిలో ప్రవేశించి తన భుజం పట్టి ఊపి నిద్ర లేవగొట్టేయడం గుర్తు వచ్చిందేమో!

కవిత మాత్రం అతడిని ఇక్కడినుండి సాగనంపే ఉపాయాలు వెదకసాగింది.

వారం రోజులు తరువాత, ఒకవుదయం—

సరిగ్గా ఎనిమిది గంటలకు స్నానానికి వస్తాడు అరుణ్.

ఆ రోజు అతడొచ్చే వేళకు బాత్‌రూమ్ తలుపులు మూసుకొని లోపల కూనిరాగాలు తీస్తోంది కవిత!

అయిదు, పది, పదిహేను నిమిషాలు గడిచిపోయాయి. లోపల కూని రాగాలతో నీళ్ళ చప్పుడు కూడా వస్తోంది! అరుణ్ ముఖంలో విసుగు చోటు చేసుకోసాగింది. ఇంకో పది నిమిషాల్లో తను బయల్దేరక పోతే కాలేజీకి వేళ మించిపోతుంది!

అరగంటకు గానీ బాత్‌రూమ్ తలుపులు విడలేదు.

"అరే! మీరింకా స్నానం చేయలేదా? చేశారనుకొన్నాను!" అమాయకంగా అంది కవిత.

అరుణ్ ముఖంలో విసుగు, చీకాకు ఎవరో మంత్రించినట్టుగా మాయమయ్యాయి. అతడి చూపులు కవితను అతుక్కుపోయాయి. చీరను రెండుమడతలుగా ఒంటికి చుట్టుకొంది కవిత! తడిసిన కేశరాసి తెల్లగా, నగ్నంగా ఉన్న వీపుమీద నీలజలదంలా జీరాడుతోంది! ఆ ముఖం, ఒళ్ళు అప్పుడే మంచులో తడిసిన తెల్లగులాబీలా ఉన్నాయి! ఎంత అందమైన దృశ్యం! ఎంత అపురూపమైన దృశ్యం!

ఆ సౌందర్యపిపాసి చూపులకు గతుక్కు మంది కవిత. అసలతడు ద్వారపాలకుడిలా తలుపు దగ్గరే నిలబడి ఉంటాడనుకోలేదు. అతడికి లేట్ కావాలనే అతడొచ్చేవేళకు బాత్‌రూంలో జొరబడి తలుపులు మూసు కొంది. కావాలనే ఆలస్యం చేసింది!

అనుకోకుండా అతడినక్కడచూసి కంగా రుగా చీర సర్దుకుంటూ లోపలకు పరుగె త్తింది కవిత.

అరుణ్ గబగబా స్నానం ముగించి, డ్రెస్‌చేసుకుని కాలేజీకి వెళ్ళిపోతుంటే కాంతమ్మ కంగారుగా పిలిచింది, "బాబూ! టిఫిన్ తీసుకోకుండా వెడుతున్నావేం?"

"టైం లేదండీ!" అంటూనే పరుగెత్తా డతడు.

అతడు టిఫిన్ తీసుకోకుండా వెళ్ళిపోయా డని ఆ రోజంతా గొణుగుతూనే ఉండి పోయింది కాంతమ్మ.

రెండురోజులు గడిచాయి.

"చిన్నమ్మగారూ! పైనున్న బాబు బొమ్మ

వేశాడండీ! ఎంత బాగుందో!" పై ...లు ఊడ్చివచ్చిన పని మనిషి చెప్పింది.

"ఓహో! ఈయన బొమ్మలు ...డా వేస్తాడు కాబోలు!" వెటకారంగా అన...ందే గాని, ఆ బొమ్మ చూడాలన్న కోరిక ...ుచు కోలేక పోయింది కవిత.

అరుణ్ క్రిందికి స్నానానికి రాగా ...సి, గబగబా పైకివెళ్ళి అరుణ్ గదిలో ...వే స్తూనే స్టాండుకు బిగించబడిన ఫ్రేమ్‌లో అర్ధ నగ్న సుందరి సాక్షాత్కరించింది.

'ఎంత అందంగా వేస్తాడు ...లు! అరుణ్ చాలా గొప్ప కళాకారుడన్న...ట.' ప్రశంసగా అనుకొంది. ఇంకొంచె... నిశి తంగా గమనించిన, కవితకు ఆ బొ...కూ తనకూ చాలా దగ్గరి పోలికలు కనిపిం...యి. మొన్న అభ్యంగస్నానంచేసి అతడికి ...దుట పడినప్పటి భంగిమ అది!

ఆ బొమ్మ తనబొమ్మగా గుర్తిస్తూనే ఆగ్ర హంతో వణికిపోయింది కవిత. స్తుపి... నా బొమ్మ వేయడానికి ఎంత ధైర్యం? అదీ అర్ధనగ్నంగా!

అప్పటికి ఆగ్రహాన్ని అణచుకొని ...ందకి వచ్చేసింది కవిత. సాయంకాలం ...తడు కాలేజీనుండి వచ్చి గదిలో కూర్చొన్న...ప్పుడు వెళ్ళింది.

గది బయట నిలబడి, తీయని కంఠ స్వరంతో, "మే ఐ కమిన్?" అంది

"ఎస్."

కవిత లోపలికి వచ్చింది.


"కూర్చోండి," అరుణ్ కుర్చీచు...ాడు.

కవిత కూర్చొని, "మీరేదో బొ...వేశా రని చెప్పింది పనిమనిషి, ఏం బొమ్మ...శారు ....ఏమిటీ...." దీర్ఘంతీస్తూ కళ్ళు ...కాల్లా నలువైపులా తిప్పింది. స్టాండ్‌మీద ...త్తాన్ని అప్పుడే చూస్తున్నట్టుగా చూసింది. లేచి స్టాండును సమీపించింది.

"ఇప్పుడే తుది మెరుగులు దిద్దాన ...ఎలా వుంది బొమ్మ?" అరుణ్ కుతూ...లంగా ప్రశ్నించాడు కూర్చున్న చోటునిం... లేచి కవిత పక్కగా వచ్చి నిలబడుతూ.

"మీరు కళాకారులైతే కావచ్చు... కాని, పర్మిషన్ లేకుండా నాబొమ్మ ...యడం మర్యాదా?" కవిత స్వరంలో తీవ్రత చోటు చేసుకుంది.

"తనకి నచ్చిన అందానికి రూప...వ్వడా నికి కళాకారుడికి ఒకరి పర్మిషన్ అ...రలేద




నుకొంటాను! మొన్న మీరు అంత ...దమైన ఫోజులో కనిపిస్తే ఏ కళాకారుడి హృదయం స్పందించదు? కుంచెపట్టి కళాఖ...డాల్ని సృష్టించ గలిగినవాడు ఆ ఫోజును ...ూరికే వదులుకొంటాడా?" అరుణ్ నవ్వు...ఖంతో అన్నాడు.

"ఛీఛీ! మీరేం మనుషులు... కసలు మేనర్సు తెలుసా? నా బొమ్మ ... అర్ధ నగ్నంగా దించడంలో మీ ఉద్దేశ్య... యిది సౌందర్యారాధన కాదు! మీ నీచ...వృత్తి వ్యక్తం చేస్తోంది. ఈబొమ్మ యె...యినా చూస్తే నా సిగ్గేంకావాలి."

కవిత దూకుడుగా అడిగిన ప్రశ్...కు చిలి పిగా జవాబిచ్చాడు అరుణ్. నా దగ్గ... దాచు కొందురుగానీ!"

"షటప్! హద్దుమీరి మాట్లాడకు!" స్టాండు మీది చిత్రం లాగేయబోయింది కవిత.

అరుణ్ ఆమె ప్రయత్నం ము...ే గమ నించి మెరుపులా ఆమెచెయ్యి పట్టు...న్నాడు. "నాబొమ్మ చింపడానికి నీకేమిటి ...కారం. నాయిష్టం వచ్చిన బొమ్మ వేస్తాను. ఇష్టం వచ్చిన భంగిమలో వేస్తాను!" అరు... కూడా కోపంగా మాట్లాడసాగాడు.

"ఇది నీ బొమ్మా?"

"లేక నీ బొమ్మా?"

"అది ఎవరిబొమ్మో ఇవాళ అ...మ్మనాన్న తేలుస్తారు. నువ్వేదో మర్యాదస్తుడివని ఇంట్లో చేరిస్తే నువ్వుచేసేపని ఇదా! ఇవాళ ఈ సంగతేదిటో తేలిపోవాలి" ...సవిసా క్రిందకి వచ్చేస్తున్న కవిత లో...ప...సంతో షంగా అనుకొంది. 'ఈ దెబ్బతో ఈ ఇల్లు విడిచి పారిపోక తప్పదు!

"వెనకటి కెప్పుడో ఆయన తండ్రి సహాయం చేశారట. ఈయనగారిని నెత్తిన ఎక్కించుకొన్నారు. పైగా అల్లుడికి చేసి నట్టు మర్యాదలూ! నా బొమ్మ అర్ధనగ్నంగా, జుగుప్సగా చిత్రించడంకాక, నా సిగ్గును తన దగ్గర దాచుకోనున్నాడు! ఆయన్ని మీరు నెత్తికెక్కించుకొంటే ఎక్కించుకొన్నారు గాని నన్ను అవమానించే అధికారం అతడి కెక్కడిది? ఈ విషయంలో మీరు కలుగ జేసుకొని అతడికి తగిన బుద్ధి చెప్పకపోతే ఆ బుద్ధి ఏదో నేనే చెబుతాను!" జరిగిన సంఘటన రుస రుస లాడుతూ చెప్పింది తల్లితో.

ఆవిడ ముసి ముసిగా నవ్వింది.

చివరికి తండ్రి దగ్గరకూడా కవిత ఫిర్యాదు పని చేయలేదు.

"అరుణ్ ఆర్టిస్ట్ కావడం, నీ బొమ్మ వేయడం నువ్వు గర్వించ తగిందేగాని, ఇందులో ఆగ్రహ పడవలసింది ఏముం దమ్మా? అతడి చిత్రంలో ఆర్ట్ ముఖ్యంగాని అసభ్యతని వెదకడం మన కుసంస్కారాన్ని వెల్లడి చేసుకోవడమే అవుతుంది!" అన్నా డాయన తేలికగా.

కవిత ఏదైనా దుమారంలేపి, తలి దండ్రుల్ని తనమీదికి పురిగొల్పితే దానికి తగిన సమాధానం వెదికే పెట్టుకున్నాడు అరుణ్. కాని అతడు సమాధానం చెప్పే అవసరమే వాళ్ళు రానీయలేదు.

* * *

కాలేజీ వదిలాక బస్సుకోసం నిలబడి వుంది కవిత.

పదినిమిషాలు వెయిట్‌చేశాక బస్సు వచ్చింది. ఈ రష్ బాగా వుంది. ఒకర్ని ఒకరు తోసుకోసాగారు. అతికష్టం మీద ఫుట్‌బోర్డు మీద అడుగు పెట్టబోయిన కవిత, వెనకనుండి జబ్బమీద ఎవరిదో చెయ్యి పడడంతో గిర్రున తలత్రిప్పి చూసింది. గత ఆరునెల్లుగా తనకి పోజులు కొడుతున్న హిప్పీజుట్టు సుందర్రావు!

ఫుట్‌బోర్డుమీద కాలుపెట్టిన కవిత కిందికి దిగి చటుక్కున కాలిచెప్పుతీసి సుందర్రావు ముఖంమీద కొట్టింది. ఏవోరెండు తిట్లుకూడ వచ్చాయి ఆమె నోటినుండి. తెలుగులో ఇంగ్లీషులో.

కొద్దిక్షణాలపాటు దిమ్మతిరిగినట్లుగా నిలబడిపోయిన అతడునెమ్మదిగా తెప్పరిల్లి కవిత చేయి పట్టుకొన్నాడు. "చెప్పుతీసి కొట్టగానే అయిపోదు! వడ్డీతో వసూలు చేయకుండా నిన్ను వదలడం కల్ల!" అతడు కరుగ్గా అన్నాడు.

బస్సు వెళ్ళిపోగా తగాదా పడుతూ కవితా సుందర్రావు మరో అయిదారుగురు స్టూడెంట్స్ రోడ్డు సైడున నిలబడిపోయారు.

"అపాలజీ చెప్పండి, మేడమ్! పొరపాటు మీదే! బస్సు ఎక్కే తొందరలో అతడు మీ జబ్బమీద చేయివేస్తే వేసి వుండవచ్చు. అది కాకతాళీయం తప్ప వుద్దేశ్యపూర్వకంగా అయివుండదు!" సుందర్రావు ఫ్రెండొకడు జడ్జిపోజులో జడ్జిమెంట్ ఇస్తున్నంత గంభీరంగా అన్నాడు.

"ఉద్దేశ్య పూర్వకంగానే అతడు నాభుజం మీద చేయివేశాడు. ఇప్పుడేకాదు. యితడు చాలా రోజుల నుండి నన్ను సతాయిస్తున్నాడు" కవిత తగ్గకుండా అంది.

పోట్లాట తీవ్రమైంది. మాటా మాట పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు! కవిత ఒక్కతే ఆడపిల్ల. చుట్టూ అయిదారుగురు దాకా వలయంగా ఏర్పడ్డ సుందర్రావూ, అతడి స్నేహితులు! కవిత క్షమార్పణ చెప్పందే వదలమని వాళ్ళు పట్టుబట్టారు. తను క్షమార్పణ చెప్పాల్సిన అవసరంలేదని కవిత గట్టిగా వాదిస్తోంది! గుంపు పెరిగిపోయింది. స్టూడెంట్సులో ఆవేశం పెరిగిపోతోంది!

ఉన్నట్టుండి ఎవరిదో చెయ్యి కవిత చెయ్యి మీదపడింది. కవిత తలెత్తి చూసేసరికి అరుణ్!

కవితకి కొండంత ధైర్యం వచ్చేసింది. అరుణ్ సాయంతో వాళ్ళకి తగిన బుద్ధిచెప్పగానీ కదలకూడదనుకొంది. సుందర్రావును చూపుతూ ఏదో చెప్పబోయింది.

"అంతా విన్నాను పద!"

అతడు బలవంతంగా కవితను గుంపు అవతలకి లాక్కువచ్చాడు. పోతూన్న టాక్సీని కేకేసి ఆపి అందులో కవితను లేసి పోనిమ్మన్నాడు టాక్సీని.

"ఏమిటి మీరిప్పుడు చేసినపని?"

"మంచిపనే చేశాను."

"మంచిపనా? మగవాడు చేయవలసిన పనేనా ఇది? వాళ్ళకు ఝడిసి పారిపోయి వచ్చినట్టు కాలేదూ?"

"మగవాడు చేయవలసిన పనేనా అంటే ఏం ఏంచేయలేదని నీ వుద్దేశ్యం?" అరుణ్ సీరియస్‌గా అడిగాడు.

"వాళ్ళని ఒక్కొక్కడ్ని పట్టుకొని కాళ్ళు కీళ్ళు విరగ్గొట్టాల్సినమాట! ఆడదాన్ని నేను చేసిన సాహసం పాటి చేయలేక పోయావు."

"రోడ్డుమీద అంతమందిని—అదీ రెచ్చిపోయిన స్టూడెంట్సుని ఎదుర్కోడానికి యిది సినిమాకాదు. నేను సినిమాలో హీరోనూ కా !"

"సిగ్గులేకపోతే సరి!"

"ఆడపిల్లకి ఇంత దుస్సాహసం పనికిరా నేను రాకపోతే. వాళ్ళనుండి యిలా తప్పించి తీసుకురాకపోతే అమ్మాయిగారి ధైర్యం ఎంతసేపు నిలిచేదో? బయటి ప్రపంచం చూడకుండా అవమానించి పంపే వాళ్ళ"

"వాళ్ళు ఏం చేసేవారోగాని, నన్ను ఇలా లాక్కువచ్చి అంతకంటే అవమానంపాలు చేశా . పారిపోయానని వాళ్ళు రేపు నిన్ను నన్ను గేలిచేయరూ?"

"వాళ్ళతో పేచీ పెట్టుకుంటే అవుతుందీ? రేపు అతడికి క్షమార్పణ చెప్పెయ్యి!"

"నా కంఠంలో ప్రాణముండగా అది జరుగదు! నేనేం అంత పిరికిదాన్ని కాదు."

" ఇతే కాలేజీ ముఖం బాగానే చూస్తా !"

" ? బెదిరిస్తున్నావా!"

" ను బెదిరించాల్సిన అవసరమేమిటి? వాళ్ళు చేత క్షమార్పణ చెప్పించుకోనిదే వదలరు నిన్ను!"

"నువ్వు ఈ బోడిసలహా ఇచ్చేకంటే కాస్త వాళ్ళని తన్ని బుద్ధిచెప్తే సంతోషించే దాన్ని!"

"చెప్పాగా? నేను సినిమా హీరోను కాదని!"

"అమ్మపాలు తాగలేదూ? ఎందుకూ మగ పుట్టుక?"

ఇంటికి వచ్చాకకూడా కవిత అదే ధోరణిలో ఉండిపోయింది. ఆ రౌడీలకు తగిన బుద్ధి చెప్పకపోవడం అటుంచి తనను లాక్కువచ్చి తనని మహావమానంపాలు చేశాడని చెప్పింది అమ్మానాన్నకి.

"ఆడపిల్లలకి అంత దుస్సాహసమేమిటి తల్లీ? దుష్టులకు దూరంగా వుండాలి, రోజూ కాలేజీకి వెళ్ళి వచ్చేదానివి! మగపిల్లలతో పేచీ పెట్టుకుంటే అవుతుందా?" తల్లి కవితనే మందలించింది.

"నువ్వూ అదేమాట? వాడు నా ఒంటిమీద చెయ్యేసినా ఏంచేసినా వాళ్ళతో పేచీ పెట్టుకుంటే అవుతుందాని ఊరుకోమంటావా. అమ్మా? వాళ్ళకి తగినబుద్ధి చెప్పక్కరలేదా?"

"చెప్పాల్సిందేగాని పద్ధతి అదికాదు. చెప్పుడిచి ముఖంమీద కొడితే ఏ మగవాడూ ఊరుకోడు." అరుణ్ అన్నాడు.

"షటప్! నీ సలహా నేనడుగలేదు!"

తల్లి ఊరుకోలేక పోయింది. అసహనంగా కూతురు చెంపమీద ఛెళ్ళు మనిపించింది. "నోరు దగ్గర పెట్టుకో. ఎవరనుకొంటున్నావు అతడు?"

"ఎవరేమిటి?"

"మీ నాన్నకు బ్రతుకుభిక్ష పెట్టిన శ్రీధరంగారి కొడుకు. ఈ ఇంటికి కాబోయే అల్లుడు" ఆవేశంతో కాంతమ్మ నోరుజారిన మాటలు.

కవితతోపాటు అరుణ్ కూడా తెల్లబోయాడు.

"శ్రీధరంగారు నిన్ను కోడలిగా చేసుకోవాలని మనసారా కోరుతున్నారు. అరుణ్ అంగీకరిస్తే నువ్వా ఇల్లు మెట్టడంకంటే మాకు కావలసింది లేదు."

కవిత మండి పడుతూ, "అతడు అంగీకరించినంత మాత్రాన అతడు ఈ యింటి అల్లుడు అయిపోతాడా? అదేలా? నేనొప్పుకోవద్దా?" అంది.

"ఎందుకొప్పుకోవే? అతడికేం తక్కువ అని?"

"నన్ను అవమానించిన ఒక స్ట్రూ టుకు బుద్ధి చెప్పలేనివాడు, వాళ్ళకు వెన్న చూపి నన్ను లాక్కువచ్చినవాడు అలాంటి మగవాడు మగవాడేకాదు నా దృష్టిలో! ఆ ంటి వాడిని నేను చ స్తే భర్తగా అంగీకరిం ను!" అనేసి విసవిసా అక్కడనుండి వెళ్ళిపో యింది కవిత.

"చూశారా! చిన్నదని ముద్దుచేసి దాన్ని ఎలా పాడుచేశారో?" కాంతమ్మ భర్తమీద ఎగిరింది.

కర్తవ్య విమూఢుడిలా కూర్చొన్నాడు భగవంతం. 'శ్రీధరం! కథ అడ్డం తిరిగింది



కదయ్యా!' అనుకొన్నాడు మనసులో.

కవిత చేసిన అవమానానికి ముఖం ంద గడ్డలా చేసుకొని పైకి వెళ్ళిపో డు అరుణ్.

మరునాడు అరుణ్ మాట యథార్థమై ది. కవితచేత క్షమార్పణ చెప్పించు కోక డా వదలలేదు సుందరరావు అతడి మిత్రబృ ం.

సాయంకాలం కవిత వచ్చేసరికి అ ణ్ తప్ప ఇంట్లో ఎవరూలేరు. ఎదురింటి మే శ్వరమ్మ కొడుకు డాబామీదనుండి పడి ల పగులగొట్టుకున్నాడని విని తల్లి యెదురి కి వెళ్ళినట్టు తెలిసింది కవితకు, అరుణ్ వల్ల.

కవిత పెరట్లోకి వెళ్ళి ముఖం కడుక్కొని వచ్చింది.

"ఇంకా టీ తాగలేదు. కొంచెం నీ చేతుల్తో చేసి యిస్తావూ?" అరుణ్ స్వరంలో చిలిపి తనం.

"ఛీఛీ! నీకా నేను టీచేసి యిచ్చేది! నిన్న నువ్వుచేసిన అవమానం నేను జన్మలో మరిచిపోతానా? మగపుట్టుక పుట్టి యెందుకూ ఆ మాత్రం ఆడపిల్లను అవమానం నుండి రక్షించక పోయాక!"

"మగపుట్టుక అవునోకాదో చూస్తావా!" అరుణ్ రెచ్చగొట్టబడిన వాడిలా లేచాడు. క్షణంలో కవితను తన రెండుచేతులతో చుట్టేశాడు. చెక్కిలిని గాఢంగా చుంబించి, "నీ దిక్కున్నచోట చెప్పుకో!" అని వదిలేశాడు. "ఇంకా ఏమైనా సందేహముంటే చెప్పు! మరోపట్టు పడతాను!" వెనక్కితిరిగి కొంటెగా నవ్వి పైకి వెళ్ళిపోయాడు.

జరిగిన సంఘటనకు మతిపోయినట్టుగా అయింది కవితకు.

అతడి పరిష్వంగాన్ని ఎందుకు ప్రతి

ఘటించలేక పోయింది! ఆ స్పర్శతో తనన తాను ఎందుకు మరిచిపోయింది! అత చేతులనుండి తన శరీరంలోకి ఏదో జరజ పాకినట్టుగా తీయని అనుభూతి. అది ఎం నేపటికీ కవితను వదిలిపోలేదు. ఇంకా అరుణ చేతులు తనని చుట్టుకొన్నట్టుగా, అత ముఖం తన ముఖం మీదికి వంగి ముద్ తీసుకోబోతున్నట్టుగా....

మరునాడు సాయంకాలం కాలేజీనుం యింటికివచ్చిన కవిత తనకు తెలియకుండా అరుణ్ కోసం ఎదురుచూడసాగింది అందం అలంకరించుకొని. ఈ రోజు అరుణ్ పిక్చర్ కి వెళ్ళాలనికూడా నిశ్చయించుకొం

ఒక్క సంఘటనతో ఇంత మార్పా? ఇ కవితకే ఆశ్చర్యం గొల్పుచున్నది!

భగవంతం ఆఫీసునుండి ఫోన్ చేశాడ శ్రీధరానికి హార్ట్ఎటాక్ వచ్చిందన్నీ, తా అరుణ్ డాక్టర్ని తీసుకొని టాక్సీలో పాత వెడుతున్నామని!

కవిత ఉస్సురుమని నిట్టూర్చింది.

మరునాడు భగవంతం ఒక్కడేవచ్చాడ తాము వెళ్ళేసరికి శ్రీధరం పోయాడట అరుణ్ అక్కడే ఉండిపోయాడు. తనతో వచ్చిన మనిషి వెనుక అరుణ్ సామానం పాక్ చేసి పంపాడు భగవంతం.

అరుణ్ రూమ్ ఖాళీ అవుతుంటే, అరుణ్ ఇక ఇక్కడికి రాడంటే కవిత గుండెలు బరువెక్కాయి.

రెండు సంవత్సరాలు కాలగర్భంలో కలసిపోగా కవిత బి.ఎ.,బి.ఇడి., అయింది.

కాంతమ్మ ఆరోగ్యం చెడిపోగా కూతురి పెళ్ళి కళ్ళచూచిపోతానని గొడవ చేయడంతో కవితకు పెళ్ళి ప్రయత్నాలు తీవ్రంగా జరిగాయి.

కవిత ఎవరికి నచ్చినా కవితకు ఎవరూ నచ్చడంలేదు! ఇప్పటికి పదికిపైగా పెళ్ళి చూపులు జరిగాయి!

వాళ్ళు విసిగిపోయి పెళ్ళిప్రయత్నాలు వి మించుకోవడం, ఇంటర్వ్యూలో సెలెక్ట్ అవ్వ కవితకు పాలేనికి పోస్టింగ్ రావడం జరిగాయి.

"పెళ్ళిచేసుకొని ఓ ఇంటిదానివై వెళ్ళి పోవలసిన వయసులో ఏం ఉద్యోగాలో!" అంటూ తల్లి ఓవైపు గొణుగుతూనే ఉన్నది.

"ఆడపిల్లవు! ఒంటరిగా వెళ్ళడం నాకేం నచ్చలేదమ్మా! నువ్వక్కడ ఇల్లూ అదీ చూచుకొనేదాకా నేను నీతో ఉంటాను" అన్నాడు తండ్రి.

"ఫర్వాలేదు, నాన్నా! అక్కడ సుశీల అనే నాక్లాస్‌మేట్ ఉంటుంది! మొన్ననే నే నిలా వస్తున్నానని ఉత్తరం వ్రాశాను దానికి. వెళ్ళి సుశీల ఇంట్లోనే దిగుతాను."

"పోనీ, అరుణ్ కి ఉత్తరం వ్రాయనా?"

"అరుణ్ కి ఎందుకూ? నేను వచ్చినా వాళ్ళింట్లో దిగను!"

"ఇంకా శత్రువేనా అతడు నీకు? అతడికి పెళ్ళయ్యి పిల్లలు కూడా అయి ఉంటారు!"

"అతడికి పెళ్ళయితే నాకేమిటి? పిల్లలు పుడితే నాకేమిటి? నేను మాత్రం అరుణ్ ఇంట్లో దిగను. అరుణ్ సహాయం నాకక్కరలేదు!"

"అతడితో నీకు పేచీ ఎందుకు వచ్చిందో నాకిప్పటికీ అర్థం కాదమ్మా!" భగవంతం ఓ




డావెస్ట్ ప్రయివేట్ లిమిటెడ్ వారి

| పశుటాన్ : | నెమ్‌లెన్ట్ : | టూబ్ యాస్ట్రన్ : |
|---|---|---|
| పశువుల ఆరోగ్యమునకు | ఈగలు, దోమలు వ్రాలనివ్వక పశువుల గాయములు, పుండ్లు త్వరగా మాన్పును | పశువుల ఆహారములో ఖనిజ లవణములు లోపించినప్పుడు త్వరగా ఎదకు వచ్చుటకు |

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,
భావన్నారాయణ వీధి,
విజయవాడ—1.

నిట్టూర్పు విడిచాడు.

ఒకనాటి ఉదయం అమ్మానాన్నకి గ బై చెప్పి పాలెం బస్సు ఎక్కింది కవిత.

పాలెంలో తనకి పోస్టింగ్ రావడం ంత చిత్రం! అరుణ్ కలుస్తాడేమో! ఎంత ర్మా ర్గుడతడు! ఒక ఆడపిల్లను కౌగలిం కొని ముద్దుకూడా పెట్టుకొని వదిలితే ఆ సం టన కేమీ విలువ వుండదనుకొన్నాడా? ండు సంవత్సరాలైనా తను ముద్దుపెట్టుకొన్న పిల్ల ఎలా ఉందని తిరిగైనా చూశాడా?.... తకు తెలీకుండానే ఆమె కళ్ళలో కన్నీ తెర కమ్ముకు వచ్చింది!

"పాలెం!"

కండక్టరు కేకతో ఉలికిపడిలేచింది విత.

పాలెంలో దిగవలసినవాళ్ళు ఇంకా అయి దారుగురిదాకా ఉన్నారు! వాళ్ళందరూ గాక కవిత తన సూటుకేసుతో దిగీ దిగడ తోనే ఎవరో ఆమె చేతిలోని సూటుకేసు లాగ సాగారు.

"ఏమిటిది?" కోపంగా అడిగింది ిత.

"సూటుకేసు అతడికివ్వు. వితా! బస్సులో ఇంకాసామానుందా నీది?" రుణ్ ముందుకు వచ్చాడు.

అనుకోకుండా అతడి నక్కడ చూసి కవిత గుండెలు చిత్రంగా స్పంది యి! అరుణ్‌కి జవాబు చెప్పకుండా క్కలు చూడసాగింది.

"ఎవరికోసం చూస్తున్నావు?"

"వెంకటనాయుడి కూతురు శీలకి ఉత్తరం వ్రాశాను. ఇలా వస్తున్నా...."

"సుశీల మా చిన్నాన్న కూతురే! నిన్న తను అర్జెంటుగా ఊరికి వెళ్ళవలసి వచ్చి నిన్ను రిసీవ్ చేసుకొనే పని నామీద పెట్టింది! బస్సులో ఇంకా సామానుందా నీది?"

"బస్సులో హోల్డాలుంది."

"సూటుకేసు వాడికిచ్చి పద. సామాను వాడు తెస్తాడు." అరుణ్ కదులుతూ అన్నాడు. కవిత అనుసరించింది. "బాగు న్నారా? పిల్లలెందరు?"

"ఇద్దరు."

"బాబోయ్! రెండేళ్ళకే!" కవిత పెద వుల నవ్వుతూన్నా మనసునిండా నీలి నీడలు!

అరుణ్ తన సహజమైన చిరునవ్వు నవ్వి ఊరుకొన్నాడు.

బస్‌స్టాప్‌కు ఎంతో దూరంలేదు అరుణ్ వాళ్ళ ఇల్లు. చాలా దగ్గరే.

ఒకనాడు తన తల్లి వర్ణించినట్టుగా చిన్న గుట్టమీద మూడంతస్తులుగా ఉన్న అరుణ్ బంగళాచూసి ఒక్క క్షణం కవిత హృదయం రెపరెపలాడింది. ఈ ఇంటికి యజమానురాలు కావలసిన తను గర్వాతిశ యంతో ఆ అవకాశాన్ని పోగొట్టుకొంది! అరుణ్ ఏపిల్లనూ మెచ్చేవాడు కాదట! ఇప్పటి భార్య ఎంత అందగత్తె అయితేనో తప్ప పెళ్ళాడి ఉండడు! ఇద్దరు అందమైన వాళ్ళు! వాళ్ళకు పుట్టిన పిల్లలు కూడా ముత్యాల్లా ముద్దులొలుకుతూ ఉండాలి!"

ఒక పల్లెటూరిలో ఎంతో ఆధునికంగా నిర్మింపబడిన ఇంటినీ, అందులో అమర్చ బడిన సామగ్రినీ అబ్బురంగా తిలకించుతూ అరుణ్‌తో గృహప్రవేశం చేసింది కవిత.

"మా అమ్మగారు!"

సోఫాలో కూర్చొని వీళ్ళ కోసమే నిరీ క్షిస్తున్నట్టుగా ఉన్న ఒక ముసలావిణ్ణి పరి చయం చేస్తూ అన్నాడు అరుణ్.

అప్రయత్నంగా కవిత చేతులు పైకి లేచేయి. "నమస్కారమండీ!"

ఆవిడలేచి కవిత చేతులుపట్టుకొంది ఆదరంగా. "ఎప్పుడనగా బయల్దేరావో! వెళ్ళమ్మా! స్నానంచేసిరా! భోజనంచేద్దువు!"

ఆవిడ ఆదరానికి కరిగిపోసాగింది కవిత.

"నీ గది చూపెడతాను పద!" మూడో అంతస్తుకు తీసుకుపోయాడు అరుణ్.

కవిత సూట్‌కేస్, హోల్డాలు ఆ గదిలో ఉంచబడి ఉన్నాయప్పటికే.

"బాగుందా ఈ గది? నిన్నటివరకు ఈ గది నేను వాడుకొనేవాడిని! నీకోసం ఖాళీ చేశాను!" అలా చెబుతూన్నప్పుడు అరుణ్ కళ్ళలో అనురాగం తొణికిసలాడింది. "ఈ కిటికీ దగ్గర నిలబడిచూడు! ఊరు, ఊరవతల పొలాలు, తోటలు అన్నీ కనిపిస్తాయి!"

తన ప్రక్కగా నిలబడి హుషారుగా మాట్లాడుతూన్న అరుణ్ ముఖంలోకి చూస్తూ, "మీ భార్యా పిల్లలూ...." అని ఆగింది కవిత.

"వాళ్ళా? మా ఆవిడ పుట్టింట్లో ఉంది."

"ఎప్పుడొస్తారు?"

"ఎప్పుడొస్తుందో ఏమిటో? పోట్లాడి పోయింది. ఆవిడ అలుక తీరాలి! అప్పుడు


దీపావళి శుభాకాంక్షలతో

ఫోన్: 76353

డీలక్స్ పెయింట్స్ ఎంటర్‌ప్రైజెస్

'డ్యూకో' 'డ్యూల ' 'డ్యూవెల్' అండ్ డ్యూలక్స్

అక్రిలిక్ ఎమల్షన్ యింట్స్ స్టాకిస్టులు


M/S ది అల్కాలి అండ్ కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

M/S ఐ. సి. ఐ. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

M/S ఇండియన్ ఎక్స్‌ప్లోసివ్స్ లిమిటెడ్

వారికి కెమికల్ డిస్ట్రిబ్యూటర్లు

కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ—520 001.



**రావాలి: అంతవరకూ ఈ తపస్సు తప్పదు వాకు"**

**"అలాగా"** ఎందుకు పోట్లా పోయింది **అవి అడగడానికి** సంకోచపడింది

**కవిత** స్నానంచేసి వచ్చేస దాపి **చక్కటి** వక్కపరిచి ఉంచింది.

**మల్లెపువ్వులా** ఉన్న బెడ్‌షీట్ మీద పడు **కొని తపబడలిక** తీర్చుకుంటున్న కవితకు **గతం కళ్ళముందు** కదిలింది. తన ని అరుణ్ **ఆక్రమించుకొన్నాడనే** కదూ అ కతో పేచీ **పెట్టుకొంది! అరుణ్** వెడుతూ వెడుతూ **పేచీని** ప్రణయంగా మార్చి వెళ డు! తన **మట్టుకు తను** పెళ్ళిచేసుకొన్నా ను. తను **మాత్రం అతడిని** మరిచిపోలేక.. మరొకడిని **తనభర్తగా** ఊహించలేక బాధ డుతోంది! **ఈ మగవాళ్ళెంత** హృదయం లేని వాళ్ళో?

**కాని,** వెమకటి తగాదా మనసులో పెట్టు **కోకుండా** అరుణ్ తనకి ఎం చక్కటి **ఆతిధ్యమిస్తున్నాడు?** తనకోసం అతడి గది **ఖాళీచేసి** ఇచ్చాడు!

కవిత ఆలోచిస్తూ ఉండగా కిటికీలోంచి **వస్తూన్న** చల్లగాలికి గాఢ నిద్ర పట్టింది.

**"అమ్మగారూ!** సందేశపడిం . లేవండి." **దాపే** వచ్చి పిలిచేదాకా మెల వ రాలేదు **కవితకు.** కవితలేచి, సోపుపెట్టె టవల్ తీసు **కొని** గబగబా క్రిందికి వచ్చిం .

"ఏమ్మా? బాగా నిద్ర ట్టినట్టుందే?" **అంటూ** పలుకరించింది అరు తల్లి.

"**అవునండీ!** పనిమనిష వ పిలిచేదాకా మెలుకువరాలేదు."

"అలపి వచ్చావు కదా?"

కవిత ముఖం కడుక్కొని వస్తూనే వంట మనిషి టీతెచ్చి ఇచ్చింది. అరుణ్ తల్లి కబుర్లు చెబుతూండగా కవిత టీ తీసుకోసాగింది.

"మీ కోడలు ఎప్పుడొస్తారండీ?"

"ఎప్పుడో నాకేం తెలుసు? అసలు ఆ కోడల్ని చూసే యోగం నాకుందోలేదో? కోడలు కోడలంటూనే ఆయన కళ్ళు మూసారు. నాపనీ అంతేఅవుతుందికామోసు!"

ఆవిడ మాటల వల్ల అరుణ్ కింకా పెళ్ళి కాలేదని తెలిసిపోయింది కవితకు! అరుణ్ ఎంత అబద్ధమాడాడు? ఎందుకోసమో ఆ అబద్ధం!

రెండురోజుల తరువాత ఒక సాయం కాలం కవిత గదిలోకి వచ్చాడు అరుణ్.

"ఎలా ఉంది మాఊరు, కవితా?"

"అప్పుడే ఏం తెలుస్తుంది! వచ్చి రెండు రోజులే అవుతోంది!" కొంచెంసేపు ఆగి అంది: "బడికి దగ్గరలోనే ఒక ఇల్లుచూపి వచ్చాను బాగుంది. రేపు వెళ్ళిపోతాను!"

"వెళ్ళిపోవా లనుకొంటున్నావా! ఏం? ఇక్కడ బాగాలేదా?"

"బాగా ఉంటేమాత్రం ఎన్నాళ్ళుంటాను? ఇదేం నామేనమామ ఇల్లా ఏమిటి? ఇప్పటికి మీరిచ్చిన ఆతిధ్యం మరువలేనిది!"

"........"అరుణ్ వదనం మ్లానమైంది.

"రేపు ఎలాగా వెళ్ళిపోతున్నాను. మీ భార్య అలుక తీరి ఎప్పుడువస్తుందో? ప్రస్తుతానికి ఆమె ఫోటో ఉంటే చూపండి!"

"నాగదిలోకి వస్తే చూపుతాను!"

"ఏం? ఇక్కడికి తీసుకురాకూడదా?"

"అబ్బే! ఆమె అంటే నాకు ఎంత అపురూపం!"

"అయితే, చూడాల్సిందే పదండి."

అరుణ్‌ని అనుసరించి అతడి గదిలోకి వెళ్ళింది కవిత. ఆమె అంతరంగం కుతూహలంతో నిండిపోయింది. అరుణ్ కింకా పెళ్ళికాలేదు కదా? ఎవరి ఫోటో చూపుతాడు?

అరుణ్ బీరువా తెరిచాడు.

స్టీల్‌ఫ్రేములో ఉన్నది ఎవరిఫోటో కాదు, కవిత ఫోటోనే!

"నాఫొటో ఇక్కడెందుకుంది?"

"ఎందుకుందీ అంటే మానాన్న మీనాన్న కలిపి పన్నిన వలలో నేను పడ్డాను కాబట్టి! నా కళా హృదయాన్ని నీ సౌందర్యం ఆకర్షించింది కాబట్టి! ఏపిల్లను చూపినా నేను మెచ్చడంలేదని చివరికి మా నాన్న మీ నాన్నతో కలిపి వేసిన ప్లానేమిటో తెలుసా?...."

తండ్రిపోయాక ఇక్కడే ఉండిపోయిన అరుణ్‌కు తల్లివల్ల తెలిసింది. తనను భగవంతం ఎందుకంతగా బలవంతంచేసి తనింట్లో ఉంచుకొన్నాడో? ఆ సంగతే కవితతో చెప్పాడు అరుణ్.

"కాని కథ అడ్డం తిరిగి నువ్వే నన్ను పెళ్ళిచేసుకోనని చెప్పేశావ్!"

"మీరే నా వలలోపడింది? మీరు సృష్టించిన వలలో నేను పడలేదా?" కవిత నిష్ఠూరంగా అంది.

ఆ రోజు కౌగలించుకొని ముద్దుపెట్టుకొన్నారే! ఆ సంఘటనను మీరు మగవారు కాబట్టి తేలిగ్గా మరిచిపోయారు. నేనెలా మరిచిపోతాననుకొన్నారు. కలహంలో ప్రణయం పుట్టించి మీదారిన మీరు వెళ్ళిపోయి మళ్ళీ తిరిగైనా చూశారుకాదు!"

"ఛీ! నువ్వు మగవాడివేనా? అంటూ నాలుగుసార్లు ఈసడించి. చస్తే నిన్ను చేసుకోనన్నప్పుడు-నేను అంతసిగ్గూ, రోషం లేనివాడినా? నాలో ఆరాధన ఎంత బలీయమైనా దాన్నిమించిన అభిమానముంది!"

"మీ అభిమానం నన్ను రెండు సంవత్సరాలు విరహంలో మాడ్చింది!" కవిత అందంగా బుంగమూతి పెట్టింది.

"విరహంలో వేడి ఎంత తీవ్రమైతే రెండుగుండెలు అంత చేరువ అవుతాయి తెలుసా?"

అరుణ్ కంఠం నిండుగా అనురాగం తొణికిసలాడగా కవితను సమీపించాడు.

మరుక్షణంలో కవిత చేతులు అరుణ్ మెడను పెనవేసుకుపోగా పరవశంతో కన్నులు అరమోడ్పులయ్యాయి. ◻